'ఒక సూర్యుండు సమస్త జీవులకు తానొక్కొక్కడై'తోచినట్లు ఒక ఏక్సిడెంట్ యెందరికో లాభం తెచ్చే అవకాశంగా కనిపించింది. 'ఏక్సిడెంట్' తీగె కదిపితే దోపిడీ డొంకంతా కనిపిస్తుంది,

ఒక రోజున మిట్టమధ్యాహ్నం, మెయిన్‌రోడ్‌కి కొంచెం పెడగా కాలవకెళ్ళే రోడమీద సుబ్బారావు స్కూటర్‌కి, రోశయ్య సైకిల్‌కి ఏక్సిడెంటయింది. సుబ్బారావు స్కూటరు సుబ్బారావుదే. రోశయ్య సైకిలు రోశయ్యది కాదు !

* * * *

సుబ్బారావు అసలుపేరు సుబ్బారావు కాదు- సుబ్బన్నశాస్త్రి. తర్వాత సుబ్బారావుగా మార్చుకున్నాడు- "సుబ్బన్నశాస్త్రి" మోస్ట్ అన్ రొమాంటిక్‌గా వున్నందున.

"అలా మీరుపేరు మార్చుకోవడం ఎంత మంచిదయిందో. మావారి పేరు సుబ్బన్నశాస్త్రి" అంటే ఎంత చెత్తగా వుందీ— "సుబ్రావ్"అంటే ఎంత లవ్‌లీగావుంది" మిసెస్ సుబ్రావ్ !

సుబ్బారావుకో స్కూటరు. స్కూటరంటే ఎంతో ప్రాణం సుబ్బారావుకి. స్కూటర్ కొనడానికి ఆఫీసులో అప్లికేషన్ పెట్టేముందు— వెస్పా కొందామా. బజాజ్ ప్రియాకొందామా లేక లాంబ్రెట్టా కొందామా అని పెద్ద మీమాంసలో పడిపోయేడు సుబ్బారావు. చివరకి మిసెస్ సుబ్రావ్ పట్టుబట్టి ఒక వెయ్యి ఎక్స్‌ట్రా అయినా బజాజ్ ప్రియానే కొనిపించింది.

"అలా నువ్వు పట్టుపట్టడం ఎంతో మంచిదయింది సుజీ" అనేవాడు సుబ్బారావు "ప్రియా" మీదపెళ్ళాంతో ఝామ్మని సెకండ్‌షోకి వెళ్తూ.

ఆ సుబ్బారావు స్కూటర్‌కి ఆ రోజు ఏక్సిడెంటయింది !

* * *

రోశయ్యని చూసిన వాళ్ళెవరూ "ఇతనికి రోషం ఏ కోశానా ఉన్నట్టు లేదే" అనుకునేట్టుంటాడు.

కానీ రోశయ్యకి రోషమూ వుంది. పౌరుషమూ వుంది. తినడానికి మాత్రం అప్పుడప్పుడు తిండి గింజలుండవు.

రోశయ్య కూలిపని చేసుకునేవాడు. వయసు 48 - 50 సంవత్సరాలుంటుంది. కానీ చూడ్డానికి 78 - 80 సంవత్సరాల వాళ్ళా వుంటాడు.

ఆ రోజు కాలవదగ్గర ఏదో పని తగిలింది. మేస్త్రీ "అరే రోసిగా - మన అప్పారావుగాడి సైకిలె తికెల్లి - నేనిమ్మన్నానని సెప్పు. ఇత్తాడు - మనింటికెల్లి బోయినం కారేజీ పట్రారా. ఒరే ! జాగరత్తగా ఎల్లరోయ్. ఏలారీకిందేనా పడేవు. మన కిదో తద్దినం" అన్నాడు.

అప్పారావు సైకిలిస్తూ "ఎవడ్రా మీ మేస్త్రీ - నీకు సైకిలిమ్మంది? తిన్నగ తీసుకొస్తావా. లేక ఏ బెంజి బండికేనా గుద్దీస్తావా? నువు సస్తే సచ్చావు - సైకిలు పోతే మనం సస్తాం" అని దీవించాడు.

* * *

మధ్యాహ్నం 12 గంట లయింది. ఎండ దంచేస్తోంది.

కాలవ్వార ఫాక్టరీకెళ్ళి. అందులో పనేస్తున్న ఫ్రెండ్‌ని "ఇవాళ నా బర్త్‌డే గురూ. నువ్వూ మీ ఆవిడా సాయంత్రం రండి. ఇంకెవర్నీ పిలవట్లేదు. సర్దాగా యేదైనా పిచ్చర్ కెళ్దాం" అని పిలిచి స్కూటర్‌మీద ఝామ్మని వస్తున్నాడు సుబ్బారావు.

* * *

ఎదవ సైకిలివ్వడానికి యెన్నిమాటలన్నాడూ!

అన్నాడూ అంటే అనడా మరి ?

డబ్బు ! డబ్బులో వుంది అంతాను.

నాకూ్కడా డబ్బుంటే "బోడి నీ సైకిలెవడిక్కావాల సినకార్లో ఎల్తాను." అనేవాణ్ని.

"కానీ ఏంసేస్తాం ? డబ్బులేదు— అంచేతే అలా అన్లేదు" అనుకుంటూ వస్తున్న రోశయ్యకి రోడ్డుమీద మెరుపు మెరిసినట్టయి కళ్లు జిగేల్మన్నయి— అదేమిటో తెలిసేలోపల రోడ్డుమీద పడున్నాడు.

"ఏవిఁటి సార్. ఏం జరిగింది?"

"ఏక్సిడెంటండీ. ఏక్సిడెంట్...."

"మనిషి చచ్చిపోయాడు...."

"ఏవిఁటి మనిషే !"

* * *

సుబ్బారావుకి ఏంజరిగిందో తెలిసేటప్పటికి - అంత మండు టెండలోనూ




'అప్పు తీర్చలేదని గేదెల్ని తోలుకొచ్చేస్తే ఎక్కడ కట్టేసుకుంటావయ్యా'

# ఏక్సిడెంట్

ఏ. రామశాస్త్రి



కాళ్ళూ, చేతులూ, చల్లబడిపోయాయి. అతనికి మొట్టమొదట వచ్చిన ఆలోచన — "ఈ రోడ్డు మీద వీళ్ళంతా కలిసి నన్ను తంతారేమో"నని. అంతకు ముందు ఎవరో కాలేజీ కుర్రాడు లారీకింద పడితే, కాలేజీ కుర్రాళ్ళంతా కలిసి లారీ డ్రైవర్ని ఎలా చితకబాదిందీ విన్నాడతను. విన్నది తల్చుకుని గడగడలాడేడు.

"సార్! మీరు చప్పున ఆ మనిషిని దగ్గరలో ఏదైనాహాస్పిటల్‌కి తీసికెళ్ళండి. మళ్ళీ పోలీసులొస్తే పెద్ద గొడవ"-ఎవరో అతని భుజం మీంచి సలహా ఇచ్చేరు.

ఎవరో రిక్షా పిల్చేరు - రోశయ్యని అందులో కూచోపెట్టి—

"రిక్షాని మన డాక్టరుబాబు ఆస్పత్రికి తీసికెళ్ళరా" అని రిక్షా అతనికి చెప్పి- "ఒరే ఇస్మాయిల్! రిక్షావెంట వెళ్ళరా" అని యింకో సైకిల్ కుర్రాణ్ణి రిక్షా వెంట పంపేరు.

సుబ్బారావు ఈ లోకంలో లేడు. మారు మాట లేకుండా రిక్షావెంట నడిచాడు.

* * *

"డాక్టర్ జగదీశ్ చంద్రప్రసాద్ బాబు యం.బి.బి.యస్. ఫిజీషియన్ అండ్ సర్జన్- ఇచ్చట పిల్లలకు పోలియోచుక్కలు వేయబడును....ఎట్‌సెట్రా" అని బోర్డుంది.

లోపల డాక్టర్ జగదీష్ చంద్రప్రసాదు బాబు చాలా విసుగ్గా వున్నారు.

"ఈ పవర్ ఫెయిల్యూర్ ఒకటి" అనుకుంటూ ఏదో ఫార్మస్యూటికల్ కంపెనీ వాళ్ళ పాంప్లెట్‌తో, విసురుకోసాగారు.

డాక్టరు బాబు "డాక్టరు" కావడానికి ఆరేళ్ళకన్నా ఎక్కువే పట్టింది. పి.యు.సి. కాగానే పెళ్ళిచేసి, డాక్టర్ని చేస్తానన్నాడు వాళ్ళ మావఁగారు. అలా మావఁగారిద్వారా డాక్టరవడమూ "బాబు" గారికి నచ్చలేదు. ఎప్పుడూ— "మా నాన్న చదివించాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఈపాటి సంపాదనన్నా వుండేదికాదు" అని గుర్తు చేసే మావఁగారి కూతురూ నచ్చలేదు. అంచేత ఆయన ఇంటిపట్టున తక్కువగా వుంటారు. వేరే ఫ్రెండ్స్ సర్కిల్ సరిగా లేనందున క్లినిక్‌లోనే ఎక్కువగా వుంటారు.

రిచ్ పేషెంట్స్ పాప్యులర్ డాక్టర్స్ దగ్గరకెళ్తారు. పాప్యులర్ డాక్టర్స్ ఎక్కువ ఫీజ్ ఛార్జ్ చేస్తారు. అన్‌పాప్యులర్ డాక్టర్స్— డాక్టర్స్‌గా వుండాలంటే తక్కువ ఫీజ్ చార్జ్ చెయ్యాలి. తక్కువ ఫీజ్ ఛార్జి చేసే వాళ్ళే బీదోళ్ళపాలిట దేవుఁళ్ళు. ఈ చివరి రకం డాక్టర్స్‌లో డాక్టర్ జగదీష్ చంద్రప్రసాద్ బాబు ఒకరు.

రోశయ్యని క్లినిక్‌లోకి తీసికెళ్ళారు. ముతక రంగు బట్టలమధ్య తెరీకాట్ బట్టల్ని పసికట్టారు డాక్టర్ జగదీశ్‌చంద్రప్రసాద్‌బాబుగారు.

"మీరలా కూచోండి" సుబ్బారావుతో చెప్పి రోశయ్యని పడుకోబెట్టిన బెంచి దగ్గరకెళ్ళి పదినిమిషాల్లో కన్సల్టింగ్ రూమ్‌లో కొచ్చారు డాక్టరుగారు. నలుగురు మనుషులు రోశయ్యకి సంబంధించిన వాళ్ళు గుమ్మంలో నుంచున్నారు.

"మరేం భయం లేదండి. గాయాలు పెద్దగా లేవు. ఓ వారం రోజులు మందు తీసుకుంటూ, డ్రెస్సింగ్ చేయించుకుంటే సరిపోతుంది." అన్నారు డాక్టరుగారు.

సుబ్బారావుకి ఏక్సిడెంటయ్యాక మొదటిసారిగా ఒక 'సింపతైజర్' దొరికాడనిపించింది. డాక్టరుగారి మీద ప్రేమ ఇనుమడించింది సుబ్బారావుకి (తనని కూచోమన్నప్పుడే డాక్టరుగారిమీద ప్రేమ పుట్టుకొచ్చింది సుబ్బారావుకి.)

"ఆ మందులకీ, వాటికీ ఎంతవుతుందో చెప్పండి డాక్టరుగారూ నేనిస్తాను" అన్నాడు సుబ్బారావు.

"అది తర్వాత చూద్దాం. ముందర వీళ్ల

సంగతేవిఁటో చూడండి. జనరల్ గా ఇలాంటి కేసులు పోలీసులు వచ్చాకకానీ హేండిల్ చెయ్యకూడదు. కానీ వీళ్ళంతా నాకు తెల్సినవాళ్ళు." అని వాళ్ళకేసి తిరిగి "ఏవఁ్రా! ఏవిఁటంటారు మీరు" అన్నారు డాక్టరు బాబు.

సైకిల్ అప్పారావు ముందుకొచ్చి అన్నాడు:

"కొత్త బండండి. ఓవరాలింగు చేయించి పదిరోజు లవలేదు. ఁపు తెల్లారే మా వూరెళ్ళాల. ఇదిగో-ఇయాల బండిలా మూలబడింది ఇపుడు...."

"సరే, సరే- నీ సైకిల్ రిపేరుచేయించి ఇవ్వాలి. అంతేకదా? చేయించి ఇస్తారు. ఏం సార్?" అని డాక్టరు బాబు సుబ్రావ్ కేసి తిరిగారు. సుబ్బారావుకి భయం తగ్గి, కొంచెం కోపం వస్తోంది. వెధవ— ఇదే అదనుకదా అని వాడి సైకిల్ కి అవసర మైన రిపేర్లన్నీ చేయించుకుందామను కుంటున్నాడు.

"నీ సైకిల్ మాటే చెప్తున్నావుగానీ— నా స్కూటర్ మాటేవిఁటి? దాని రిపేర్ కి కనీసం రెండువందలైనా అవుతుంది. నా కెవడిస్తాడు?"

"ఎవడిస్తాడని మమ్మల్నడుగు తారేటండీ? సైకిల్ని మీరు గుద్దేశారు. సైకిల్ రిపేరు చేయించి ఇవ్వండి." అప్పారావు కొంచెం గొంతు పెంచాడు.

"వాళ్ళతో మనం ఆ లైన్లో మాట్లాడి ప్రయోజనం లేదండి. వెధవలు. యెంత మాట పడితే అంత మాటంటారు. మనం యెన్నన్నా వాళ్ళొకటంటే పడలేంకదా. యెంతైనా లేబరు వెధవలు" అని ఇంగ్లీషులో హితబోధ చేశారు డాక్టరు బాబు.

"ఇప్పుడు సైకిల్ రిపేరు చేయించమంటే నేనెక్కడని చేయించేది? దాని కెంతవుతుందో చెప్పమనండి. యిస్తాను" నీరసంగా అన్నాడు (ఇంగ్లీషులో) సుబ్బారావు.

"ఆ రిపేరేదో నువ్వే చేయించుకో అప్పారావ్. ఎంతవుతుందో చెప్పెయ్. ఇచ్చేస్తారు" అన్నారు డాక్టరు బాబు. మీడియేటరు పాత్రని ఫుల్ గా పోర్ట్రే (Portray) చేస్తూ.

"కనీసం ఎనభై రూపాయిలేనా అవుద్దండి. రెండు చక్రాలూ బెండు తీయించాల. హేండిల్ బారు సరి చేయించాల. ఇంకా...." అప్పారావు పుంజుకున్నాడు.

"సరె, సరే - ఆ ఎనభై ఇచ్చేయండి సార్."

"వెధవ. ఆ ఇరవై తక్కువెందుకు చెప్పాడో. పూర్తిగా వందా తీసుకుంటే పోయేది దొంగ వెధవ!" అని మనసారా తిట్టుకుని ఎనభై ఇచ్చాడు సుబ్బారావు.

"ఓరి భగవంతుడా! హాయిగా రోజూ పదో, పదిహేనో తెచ్చుకునే వోడికి నీకేం గతి పట్టిందిరో రోశిగా!" అన్నారెవరో- మతకరంగు పంచా, తలగుడ్డ చుట్టుకున్న మనిషి ఎవరివైపూ చూడకుండా జనరల్ గా ఉద్ఘాటించాడు.

అతఁ మళ్ళీ "మాలాటోళ్ళకి రెక్కాడితేకానీ డొక్కాడదు. డాట్టరు బాబూ. ఈ రోశిగాడిలా పడిపోయేడు. తవఁరేవోఁ పది రోజులన్నా పక్కలో ఉండాలంటున్నారు. మరి ఆడి సంసారం గడిచేదెలా బాబూ" అన్నాడు డాక్టరు బాబుతో.

"ఇంతకీ- వీడు రెస్టు తీసుకునే పది రోజులకీ ఏదో ముట్టచెప్పాలంటావు?" అని, సుబ్బారావుతో "అదినాయవేఁలెండి. పాపం! వీళ్ళకి ఏరోజుకారోజే— పనిలేక పోతే పస్తులే. రోజుకి ఎనిమిది చొప్పున పదిరోజులకీ...."

"బాబూ, మనోడు పన్లోకెళ్తే కనాకష్టంగా పదేను రూపాయలన్నా సంపాయిత్తాడు బాబూ. తాపీ పనా. మరో టా బాబూ" అన్నాడు బీదప్రజల ప్రతినిధి.

"ఒరేయ్! ఇంక నువ్వు మాట్లాడకు— ఏదో పోనీ గదా అని చెప్పి సాయం చేస్తుంటే బేరాలు మొదలెడతావు?.... పది హేనూ. ఇరవై యిమ్మంటే ఆ బాబు

## వెయ్యేళ్ల తెలుగు పద్యం

ప్రారంభించిన వేదపాఠములకున్ ప్రత్యూహమౌనంచునో
యేరా తమ్ముడ! నన్నుజూడ చనుదే వెన్నాళ్ళనో యుండి, చ
క్షూ రాజీవ యుగంబువాచె నిను కన్గోకున్కి, మీ బావయున్
నీ రాకల్ మదిగోరు చంద్రు పొడుపుల్, నీరాకరంబున్ బలెన్.

— తెనాలి రామకృష్ణుడు.

నేర్చుకుంటున్న వేదపాఠాలకు (వ్యంగ్యం) ఆటంక మవుతుందనేమో ఏరా తమ్ముడా! యెన్నాళ్ళనుంచో నన్ను చూడటానికయినా రాలేదు. కళ్లు వాచి పోయాయి నిన్ను చూడక. మీ బావకూడా నీ రాకకోసం చంద్రోదయం కోసం సముద్రం యెదురు చూస్తున్నట్లుగా వున్నాడు.

నిగమశర్మ స్త్రీ వ్యసనంతో ఆస్తినీ, కుటుంబ గౌరవాన్నీ కొంచెం చేశాడు. కట్టుకున్న భార్యను నిర్లక్ష్యం చేశాడు. అత్తింట వున్న అక్క యిదంతా తెలుసుకుని కుటుంబంతోసహా పుట్టింటికి వచ్చింది. సంసార నిర్వహణలో తన నేర్పునూ, కష్టాల విషయంలో ఓర్పునూ, కన్నవారికి ఓదార్పునూ చూపి.... మరింక తన తీర్పునూ యిచ్చి, తమ్మునివల్ల 'ఆ సంసారానికి వచ్చిపడిన సమస్యను పరిష్కరించాలనుకుంది. హఠాత్తుగా "చుక్క తెగిపడినట్లుగా" వచ్చిన తమ్ముణ్ని ఆపింది, "మేనల్లుడితో ఆడుకోమ"ని కొడుకు నందించి, తనూ, మఱదలూ పనిలో కురికి, తమ్ముని కిష్టమైన వంటకాలు చేసి, భర్తతోపాటు తమ్మునికీ, తలిదండ్రులకూ వడ్డించింది.

భార్య చిలకలు చుట్టి యిస్తూంటే, చిరునవ్వుతో "మహా శిషుడువోలె" కూచున్న తమ్మునిపక్కన "పద్మకర్ణిక కొలువున్న పద్మవోలె" కూచుని చంటిబిడ్డకు పాలిస్తూ, తమ్ముని తల దువ్వుతూ ప్రారంభించింది హితబోధ. లాలించి, కోపించి, హెచ్చరించి చెప్పింది.

తెనాలి రామకృష్ణుని, "పాండురంగ మహాత్మ్యం" లోని ఉపకథ—నిగమశర్మోపాఖ్యానం. అచ్చంగా తెలుగు కుటుంబ జీవితానికీ, తోబుట్టువుల అనుబంధానికీ, సంప్రదాయానికీ అద్దం పట్టిన రచన! పేరు చెప్పకపోయినా, తీరు గుర్తుండి తీరేలా చిత్రించాడు ఆమెను. "నిగమశర్మ అక్క"గా సాహిత్యంలో నిలిచిపోయింది ఆ మహిళ.

—శ్రుతి

మటుకు యెక్కణ్ణించి తెస్తారు?" అనివాణ్ణి కసురుకుని సుబ్బారావుకేసి తిరిగి "ఎనభై యిచ్చేయండి సార్" అన్నారు డాక్టరు బాబు.

"ఈయనేదో సాయం చేస్తా డనుకుంటే ఈయనకూడా చావకిందనీరులాగ ముంచేస్తే వున్నాడు" అని మనసులో డాక్టరుబాబుని కూడా తిట్టుకుని ఎనభయ్యీ తీసి యిచ్చాడు సుబ్బారావు.

"మీ పనయ్యిందిగా వెళ్ళండి. వాణ్ణి యింటికి తీసికెళ్ళండి" అని అక్కడున్న వాళ్ళని పంపేసి సుబ్బారావుతో—

"ఇకపోతే వీడి ఇంజెక్షన్‌కీ, డ్రెస్సింగ్స్‌కీ వగైరాలకి ఓ ఫిఫ్టీ యివ్వండి" అని



డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్
పట్టులా మృదువైన, నల్లటి, పొడుగుపాటి శిరోజాల
సంప్రదాయిక శోభ

దట్టంగా, పొడుగ్గా, నల్లగా నిగనిగలాడే జుట్టు స్త్రీకి అందాన్ని యినుమడిస్తుంది అన్న సామెతను డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ రుజువుపరుస్తోంది. డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ రాసుకున్నప్పుడు అది మీ జుట్టు కుదుళ్లలో ఇంకి, మీ జుట్టుకు శక్తినిస్తుంది. ఈ నూనె బాగా మర్దన చేసినట్టయితే ఉపశమనంగా వుండి. మెదడుకు చల్లదనం కలిగిస్తుంది జుట్టు నిగనిగలాడుతు ఎంతో అందంగా వుంటుంది. రోజంతా సువాసనతో, రేగిపోకుండా వుంటుంది. దీని కారణంగానే. తమ శిరోజాల సౌందర్యం పట్ల శ్రద్ధవహించే మహిళలు డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్‌నే ఎక్కువగా కోరుకోటంలో ఆశ్చర్యం లేదు.




చక్కటి సువాసన

డాబర్—ఇంచుమించు నూరేండ్లుగా మీ ఆరోగ్యం, అందాల పట్ల శ్రద్ధవహిస్తున్న సంస్థ.

# జోకాభిరామాయణం

భార్యాభర్తలు ప్రయాణం చేస్తున్నారు బస్సులో. ఒక సీటు ఖాళీ కాగానే భార్యను నుంచోబెట్టి భర్త కూర్చున్నాడు.

"అదేమిటండీ! మీ ఆవిడ పాపం నిలబడి ఉంటే మీరు కూర్చున్నారు?"

"అవును. మా ఆవిడ నిలబడి ఉంటే ఎవరో ఒకరు లేచి జాగా ఇస్తారు. నేను నిలబడితే ఎవరిస్తారు?"

★

ఇద్దరు మన స్తత్వ శాస్త్రజ్ఞులు ఒక సభలో కలుసుకున్నారు. ఒకాయన "ఏమండోయ్ కులాసాగా ఉన్నారా?" అని అడిగాడు.

రెండో ఆయన తలూపి "అతడది ఎందుకడిగాడా?" అని ఆలోచించసాగాడు.

★

ఐంద్రజాలికుడి ఇంటికి వెళ్ళి "మీరు కత్తులు మింగుతారంటగా! ఏదీ ఇప్పుడు కాసిని మింగి చూపించండి?" అని అడిగాడు ఒక సుబ్బారావు.

ఐంద్రజాలికుడు మొహమాటం కొద్దీ కాసిని మేకులు, సూదులు మింగివేశాడు.

"కత్తులు తినరేం?" సుబ్బారావు అడిగాడు.

"ఇప్పుడు తినకూడదండి. ఈ సూదులూ, మేకులూ పథ్యం పుచ్చుకుంటున్నాను." అన్నాడు ఐంద్రజాలికుడు.

—బద్దిగం అరుణశ్రీ. పాండురంగారెడ్డి

★

భర్త : ఏమిటేవ్! తోటకూర మొక్కలు బచ్చలి మొక్కలు పీకి ఎండబెడుతున్నావ్?

భార్య : డాక్టరుగారు వేసవికాలంలో ఎక్కువగా ఆకుకూరలు వాడటం మంచిదని అన్నారు.

—దుంపా వెంకటేశ్వరరావు

★

ఒకతను : ఆఫీసరు ఎన్ని చివాట్లు పెట్టినా ఓర్పుగా వున్నావే! ఇంత సహనశక్తి ఎలా సంపాయించావ్?

రెండవతను : నేను చదువుకునే రోజుల్లో కాలేజీ అమ్మాయిలకి లవ్ లెటర్సు అవీ, ఇవీ వ్రాసి........

★

ఒకతను: అబ్బాయిని తీసుకొని పోతున్నారు ఎక్కడికి?

రెండవ అతను : ఎక్కడబడితే అక్కడ కాగితాలు పిచ్చిపిచ్చిగా చించిపారేస్తున్నాడు. పిటీబస్ కండక్టరుగా పనికొస్తాడేమోనని తీసుకొని పోతున్నా.

—గంగిశెట్టి రాధాకృష్ణ

చాలా ప్లైన్ (Plain)గా చెప్పారు డాక్టరుగారు.

"నే నివ్వను. నీ దిక్కున్న చోట చెప్పుకో" అందా మనుకుని. అనకుండానే పర్సు తెరిచాడు సుబ్బారావు. పర్సు ఖాళీ!

"సారీ డాక్టరుగారూ - ఉన్నడబ్బంతా ఐపోయింది. ఇంటికి వెళ్ళి పట్టుకొచ్చిస్తాను." అన్నాడు సుబ్బారావు.

"No problem sir. పర్వాలేదు. నిమ్మళంగా ఇవ్వండి. నేను. జస్ట్. ఎంతవుతుందో చెప్పానంతే. అయినా రేపట్నించీ ఇంజక్షన్లు మొదలెట్టాలి. ఏదైనా గాయం సెప్టిక్ అయితే పెద్ద కేసయిపోతుంది. మీరు నిమ్మళంగా ఇవ్వండి- పరవాలేదు."

డాక్టరుగారు- ఇప్పుడివ్వకపోతే- వాడి గాయాలన్నీ ఇప్పుడే సెప్టిక్ ఐపోతాయన్నటు చెప్పారు.

వీడూ వాళ్ళతో పాటే. ఇవ్వకుండా నేనెక్కడ పారిపోతానో అని వీడి భయం" అనుకుని సుబ్బారావు-

"No No sir. I will bring the money within an hour." అని డాక్టరుగారి దగ్గర సెలవు పుచ్చుకుని- గంటలో ఏభయ్యీ తెచ్చి ఇచ్చేసి. Half day శలవుపెట్టి. మెకానిక్‌తో స్కూటర్ తీసుకెళ్ళమని చెప్పి ఇంటికెళ్ళి పడుకున్నాడు.

*     *     *

హాస్పిటల్‌లో డాక్టరుబాబు రోశయ్యాని పడుకోబెటిన గదిలోకెళ్ళి- "ఏరా రోశిగా ఎలావుంది? ఇవిగో ఈ మందులు వేసుకో. రోజూ పొద్దున. మధ్యాహ్నం. రాత్రి రెండేసి చొప్పున వేసుకో గాయాలేం పెద్దగా తగల్లేదులే" అన్నారు.

రోశయ్య "మరి రేపు రమ్మంటారా బాబూ- సూది మందుకి?" అన్నాడు.

"అబ్బే! ఎందుకురా? అవసరంలేదు. రెండు రోజుల్లో మానిపోతాయి గాయాలు. దెబ్బలు తగిలినచోట మీ ఆడమనిషిని కాపడం పెట్టమను" అని డాక్టరుగారు కన్సల్టింగ్ రూమ్‌లోకి వెళ్ళిపోయేరు.

సైకిలప్పారావు సైకిల్ని షాపులో యిస్తూ "అరే నరసిమ్మూ! ఈ హేండిల్ బారు బెండుతీసి. కుర్రోడికిచ్చి బండిని యింటికి పంపరా" అని హడావుడిగా రోడ్డు మీద పడ్డాడు. రాత్రికి రోజూ వేసుకునే "నాటు" సరుక్కి బదులు "సీటు" వేసుకో వచ్చునే సంతోషాన్ని మొహం మీదకి రాకుండా జాగ్రత్తపడుతూ.

*     *     *

సుబ్బారావు రోశయ్య కోసం యిచ్చిన డబ్బు తీసుకున్న "రోశయ్యతాలూకు మడిసి" రోశయ్యని యింటిదగ్గర దిగబెట్టి "రోజుకి పదేనా సంపాయిత్తాడు మా రోశిగాడు అని యెంత సెప్పినా ఇయిగో ఈ యాభై యిప్పించాడ్రా ఆ డాట్రు బాబు. పది రోజులు పక్కమీదుండా లన్నాడు. ఒళ్ళు జాగర్తరో నాయినా" అని యాభై రోశిగాడి చేతిలోపెట్టి బయటపడ్డాడు.

*     *     *

"పది రోజులు పక్కమీదుండా లన్నాడు గందా డాట్రు బాబు - మరి గడిచేదెట్టా?" అంది రోశయ్య పెళ్లాం.

"ఓసి నీ.... పది రోజులూ ఇంటోనే తొంగుంటా ననుకున్నావేంటే ఎర్రి మొకంవా? రేపు లెగిసెళ్ళి పన్లోజేరనూ?" అని "సరెసరె- నీకెందు కయన్నీ? కాత్త ఏణ్ణీళ్ళు పెట్టు- నే నిప్పుడే వత్తా" అంటూ బయటికి దారితీశాడు.

## పొగ త్రాగుడువలన రోడ్డు ప్రమాదాలు

పొగ త్రాగటం రోడ్డు ప్రమాదాలకు దారితీసుందని కారు నడుపుతూ పొగ త్రాగడం మరీ ప్రమాదకరమని. పశ్చిమ జర్మనీ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఫెర్డినాండ్ స్మిత్ తెలియచేస్తున్నారు. సిగరెట్ పొగలోని కార్బన్ మోనాక్సైడ్. నికోటిన్‌ల వలన త్వరగా అలసట కలుగుతుంది. అంతేగాక చూపు మందగించడం, ధ్యాస తగ్గడం జరుగవచ్చు. నికోటిన్ వలన రక్తపు పోటు పెరుగుతుంది. కార్బను మోనాక్సైడ్.వలన ఆక్సిజన్ సరిగా అందదు. కొంతమందికి తలనొప్పి, నిద్రమంకు కూడా ఏర్పడతాయి. అందువలన వీరు ఎక్కువ ప్రమాదాలు చేయడానికి అవకాశం వున్నది. పశ్చిమ జర్మనీలో సిగరెట్ కాల్చుకునేటపుడు ప్రమాదం సంభవిస్తే. ఇన్సూరెన్సు కంపెనీవారు నష్ట పరిహారం చెల్లింపరు.

## తగాదాలకోసం తర్ఫీదు

పశ్చిమ జర్మనీలో ఒక మహిళా మానసికవేత్త తగాదాల కోసం తర్ఫీదు యిస్తున్నారు. ఆమె పేరు డోరిస్‌హాస్. కోపం మనసులో పేరుకుని పోరాదని, అది అప్పుడప్పుడు బయటపడాలని ఆమె అంటున్నారు. మనసులోనే వుంచుకుంటే కోపం ఒక్కసారిగా ప్రవాహంవలె బయటపడవచ్చు. ఆ సమయంలో మనుషులు ఉచితానుచితాలను కూడా గమనింపరు. మానసికారోగ్యాన్ని కాపాడుకొనడానికి కోపాన్ని అప్పుడప్పుడు వెడలగక్కాలంటారు. కోపాన్ని తగ్గించటానికి ఆమె కొన్ని చిట్కాలను కూడా ఉదహరించారు. కోపం ఎందుకొచ్చిందో ఆత్మ పరిశీలన చేసుకొనడం ముఖ్యం. ఎప్పుడూ అవి జరగలేదని, లేక యివి జరగలేదనో అనుకోకూడదు. అంతగా కోపం శ్రుతిమించితే, తలగడతో యుద్ధానికి తలపడటంతో వూరట లభిస్తుందని అంటున్నారు ఆమె.

"నూకాలమ్మ కొట్లో సారా చౌగ్గా దొరుకుద్దేగానీ - అంతా కల్తీనే ఇయ్యాళ ఏడుకొండలు కొట్టుకెళ్ళాల" అనుకుంటూ అటు దారితీశాడు రోశయ్య.

* * *

"ఏవిటీ? రెండు వందల పది రూపాయలా? నా కించక్కా మంచి అమెరికన్ జార్జెట్ చీర వచ్చేది కదండీ" అని వాపోయింది మిసెస్ సుబ్బారావు ఆ రాత్రి.

"నేను మాత్రం ఏం చెయ్యను సుజీ? వాళ్ళంతా లేబరు వెధవలు- పట్టుకు తంతే దిక్కేవరు? అయినా నీ అమెరికన్ జార్జెట్ కి అడ్డమేం వొచ్చింది? ఈ ఖర్చంతా కన్వేయన్స్ క్లెయిమ్ రాసెయ్యనూ?" అన్నాడు మిస్టర్ సుబ్బారావు. ★




## ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**
F-15 ",EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

## ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్‌మార్కు కాబడిన

**A.S. బ్రాండ్ పప్పు నూనె**

**మేన్షన్ బ్రాండ్ నువ్వుల నూనె**

✿ ఊరగాయలను మెత్తబడనీయవు. ✿ బూజు పట్టనీయవు.
✿ చాలాకాలము నిల్వయుండును. ✿ అమితముగ రుచిని కలుగజేయును

16, 4, 2 కేజీల డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్కు సీలును గమనించి కొనుడు.

డిపోలు : * డా. ఊకక్కి స్ట్రీటు, తెనాలి, ఫోన్: 150
* 1-3-166, రాజా మొదలియారు స్ట్రీటు, కళాసిగుడ, సికింద్రాబాద్, ఫోన్: 76160

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజెంట్లు కలరు.

Manufacturers స్థాపితం : 1910

**అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట**

ఇండియాలో కెల్లా పెద్ద అగ్‌మార్కు జింజిలీ ఆయిలు ప్యాకర్సు

## తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)